# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 3 ఏప్రిల్ 2025

సంపుటి: 14, సంచిక: 361 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

అమరావతి ఏప్రిల్ 2 (నిఘా న్యూస్): రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి

..మిగతా 2లో





2

## ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

# రాహుల్ ఆదేశాల మేరకు బీసీ కులగణన

మా రాష్ట్రంలో ఆమోదించిన బీసీ బిల్లును ఆమోదించండి

గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు

మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు

జంతరమంతర్ బీసీ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (నిఘా న్యూస్): బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా

..మిగతా 2లో



## వక్ఫ్ సవరణ చేయకుంటే...

# పార్లమెంటు స్థలం మాదే అంటరు

దక్షిణ భారతంలోని తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లెయిమ్ చేసింది



లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

తప్పుడు సమాచారాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లొద్దు అని వినతి

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (నిఘా న్యూస్): వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే, పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లెయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా

..మిగతా 2లో






## హెచ్‌సీయూలో చెట్లను తొలగించొద్దని

# కోర్టు ఆదేశం

సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

నేటికి వాయిదా వేసిన హైకోర్టు

ఉద్యాన వనంగా గుర్తించాలని కోర్టులో విద్యార్థుల పిటిషన్

హైదరాబాద్ ఏప్రిల్ 2(నిఘా న్యూస్): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్ తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే 2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో

..మిగతా 2లో



## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం

నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలి

పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 2(నిఘా న్యూస్):: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ

..మిగతా 2లో

## వైసీపీలో బలమైన నాయకత్వాన్ని భయపెట్టే ప్రయత్నం


ఆడుదాం ఆంధ్రాలో అవినీతే లేదు

ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు

మాజీమంత్రి ఆర్‌కె రోజా వ్యాఖ్యలు



2




## ఎల్‌ఆర్‌ఎస్ గడువు నెలరోజుల పెంపు

ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు


హైదరాబాద్ ఏప్రిల్ 2(నిఘా న్యూస్): తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో

..మిగతా 2లో

## ఏపీలో బర్డ్ ఫ్లూతో చిన్నారి మృతి

కోడిని కోస్తున్నప్పుడు బాలిక ఒక చిన్న చికెన్ ముక్క నోట్లో పెట్టుకుంది

బాలిక స్వాబ్ శాంపిల్స్‌తో బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ




2

## నియోజక వర్గానికి లక్ష టార్గెట్

రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన



2

## ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

కూతురు పరిస్థితి విషమం

నిందితుడిని గంటల్లోనే పట్టుకున పోలీసులు

ఘటనపై సీఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి



2



## ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

### అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి, ఏప్రిల్ 2(నిఘా న్యూస్)::** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడు శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు మర్యాదపూర్వకంగా సిఎ చంద్రబాబును కలిశారు.

## వక్ఫ్ సవరణ చేయకుంటే పార్లమెంటు స్థలం మాదే అంటరు

మొదటి పేజీ తరువాయి...

వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడిరచారు. ఈ బిల్లును తీసుకు రాకపోతే పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.



## ఎల్ఆర్ఎస్ గడువు నెలరోజుల పెంపు

మొదటి పేజీ తరువాయి...

పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండిరగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా వాటికి సంబంధించి ప్రొసీడిరగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడిరచాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## హెచ్‌సీయూలో చెట్లను తొలగించొద్దని కోర్టు ఆదేశం

మొదటి పేజీ తరువాయి...

ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే, కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం, నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని, ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని,ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిపై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ, ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని, ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# రాహుల్ ఆదేశాల మేరకు బీసీ కులగణన

మొదటి పేజీ తరువాయి...



చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిరదని సీఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.



## నియోజక వర్గానికి లక్ష టార్గెట్

**గజ్వేల్ ఏప్రిల్ 2(నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధ్యైర్యం వచ్చేలా ఉండాలని మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో బలమైన నాయకత్వాన్ని భయపెట్టే ప్రయత్నం

**అమరావతి ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం. శాప్ ఛైర్మన్‌కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు. మేం భయపడబోం అని అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా, వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం, ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు. అంతా పారదర్శకంగా జరిగింది. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా, వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

## రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి...

నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజా - గొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణ పనులు పూర్తయ్యిపోయాయి. దీంతో బైపాస్ క్రాస్ అయ్యే ప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకు పోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే ప్లాన్ ఆఫ్ యాక్షన్ జరుగుతుంది. తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో సమావేశం అయ్యి ఇదే అంశంపై చర్చించారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ మాట్లాడుకుని, నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ ప్రస్తుతం బైపాస్ ఆపేసి, నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తి చేయాలంటే మరో 15 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. అయితే, తొలుత బైపాస్ పూర్తి చేయడానికే పచ్చ జెండా ఊపారు. దీంతో ఈ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. వర్షాలు మొదలయ్యే లోపు జూన్ ఆఖరుకు బైపాస్ పెండిరగ్ పనులు అని పూర్తయ్యి అందుబాటులోకి రానుంది.

## ఏపీలో బర్డ్ ఫ్లూతో చిన్నారి మృతి

**నరసరావుపేట ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వైరస్‌తో ఒక చిన్నారి చనిపోయింది. పల్నాడు జిల్లా, నరసరావుపేటలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. రెండేళ్ల బాలిక పచ్చి కోడి మాంసం తినడం వల్ల అనారోగ్యం పాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన రాష్ట్రంలో ఆందోళన కలిగించే అయినప్పటికీ అధికారులు అంతగా భయపడాల్సిన పని లేదంటున్నారు. మార్చి 4న బాలిక అనారోగ్యంతో బాధపడుతుండగా, తల్లిదండ్రులు ఆమెను మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మార్చి 16న ఆమె మృతి చెందింది. అయితే, తాజాగా వచ్చిన బాలిక స్వాబ్ శాంపిల్స్ ఆమెకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకినట్లు నిర్ధారణ చేశాయి. కోడిని కోస్తున్నప్పుడు బాలిక ఒక చిన్న చికెన్ ముక్క నోట్లో పెట్టుకుంది. ఆ మాంసం తిన్న కొద్దిసేపటికే చిన్నారికి అనారోగ్య లక్షణాలు కనిపించడం విశేషం. బర్డ్ ఫ్లూ వైరస్ మానవులకు సంక్రమించే సామర్థ్యాన్ని ఈ ఘటన సూచిస్తోంది.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

మొదటి పేజీ తరువాయి...




విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

# ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

### కూతురు పరిస్థితి విషమం

### నిందితుడిని గంటల్లోనే పట్టుకున పోలీసులు

### ఘటనపై సీఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి



**విశాఖపట్నం ఏప్రిల్ 2(నిఘా న్యూస్):** మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా, కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా యువతి తీవ్రంగా గాయపడిరది. ప్రస్తుతం యువతి గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కార్పొరేటర్



**రామంతపూర్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** పేదవాని ఇంట్లో సన్న బియ్యం వండాలి. పేదవాని కడుపు నింపాలి ప్రతిరోజు పండుగ కావాలి అనేదే భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన అని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. బుధవారం ఆర్టీసీ కాలనీలోని చౌక ధరల దుకాణం వద్ద ఆమె సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాసు, నాగేష్ గుప్తా, అల్లాడి నిరంజన్ గౌడ్, దయానంద రెడ్డి, తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, వేముల తిరుపతయ్య, పర్రి శ్రీనివాస్, వీణ, డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



**నల్లకుంట, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తీవ్రమైన ఎండల దృష్ట్యా శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. నల్లకుంట రామాలయం వద్ద గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మజ్జిగ ప్యాకెట్స్ అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా ఎండాకాలంలో దేవాలయాలు, నాలుగు రోడ్ల కూడళ్లలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి తెలియచేశారు. ఈ సంవత్సరం ఎండాకాలంలోనూ మజ్జిగ వితరణ, మంచి నీళ్ళ వితరణ చేయదలచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ, సుబ్బలక్ష్మి, సునంద తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణీ



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. అదేవిధంగా కె.ఎస్.ఎస్‌ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాల్సిందిగా బూత్ కమిటీ కన్వీనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డితో పాటు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం.సుబ్రహ్మణ్యం యాదవ్ మాజీ సర్పంచ్ బూత్ కన్వీనర్ ఆర్ ఆర్ శివ శంకర్ రెడ్డి విద్య కమిటీ చైర్మన్ తిరుపాల్రెడ్డి పార్టీ నాయకులు శంకర్ రెడ్డి వెంకటేష్ మునికృష్ణారెడ్డి సుబ్బారెడ్డి హరి శివ మబ్బు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత అశోక్ మృతి

### నివాళులు అర్పించిన నేతలు



**నాచారం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిటకోర్ అశోక్ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి నీలంరెడ్డి అశోక్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అశోక్ కుమార్ 35 సంవత్సరాల నుండి బండారి వారి కుటుంబంతో కలిసి పనిచేస్తున్నాడని ఒక కుటుంబ సభ్యునిగా కలిసిమెలిసి ఉండే మంచి నాయకుడిని కోల్పోయామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, ప్రీతి రెడ్డి, భాగ్య, విఠల్ యాదవ్, దాసరి కర్ణ, భాను, టేకులపల్లి రామచందర్, చంద్రశేఖర్, ఖాదర్, సంతోష్, ఈశ్వర్ గౌడ్, నర్సింగ్ రావు, బొట్టు మల్లీ, కెప్టెన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన గంగారావు



**బెల్లంకొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థులకు మండల బీసీ సెల్ గుంజ గంగారావు ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. వేసవిలో ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు మజ్జిగ ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 23 వరకు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని ప్రధానోపాధ్యాయులు జయరాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి, జనసేన వైస్ ప్రెసిడెంట్ జెఎస్ పాదం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లందులో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

- పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇంచార్జ్ ముప్వ విజయబాబు

**ఇల్లందు, మార్చి 2 (నిఘా న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పట్టణంలో ఎఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇంచార్జ్ మువ్వ విజయబాబు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, పట్టణ మండల అధ్యక్షులు డానియల్, పులి సైదులు,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మొదట అంబేద్కర్,కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించి మహాత్మా గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర ముగించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మువ్వ విజయబాబు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన



పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలలో



సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు. కావున గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక సర్దార్ పాపన్న: నేర్ధం

**చిలుకానగర్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చిలుకా నగర్ లోని పాపన్న విగ్రహం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న సేన, తెలంగాణ ఉద్యమ నేత, నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి సేవా సంస్థ ఫౌండర్ నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బూత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపు సదానంద్, చిలుకానగర్ బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్, చిలకనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దత్త సాయి, తెలంగాణ సంపత్,మొరిగాడి ఉపేందర్ గౌడ్, ఘనగాని అంజయ్య గౌడ్, పల్సం సోమన్న గౌడ్, బూత్కూరి సాయి గౌడ్, మల్లం నరేష్ గౌడ్, మట్ట రమేష్ గౌడ్, చిత్తలూరి ఉపేందర్ గౌడ్,



వంగ రాజు గౌడ్, మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి, న్యూ హేమ నగర్ కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్, పాశం హేమలత గౌడ్, బూడిద జాంగిర్ గౌడ్, సకినాల ప్రసాద్ నేత, హమీద్, సుధాకర్, కేశవ్, రామకృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్, అంజి, సునీల్ నాయక్, కొయ్యడ రాజయ్య,నాగు సత్యనారాయణ, బాలు, కట్ట వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్నకు ఎమ్మెల్యే నివాళులు

### హాజరైన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్



**మౌలాలి, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా హెచ్.బి కాలనీలోని సర్వాయి పాపన్న విగ్రహానికి, స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి పూలమాలలు వేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది.సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి కృషిని, పట్టుదలను, వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిది. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం. సబ్బండ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడంతోపాటు, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ,బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి

### జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేరు, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని,సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు.రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను, దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు పాపన్న.సామాన్య గీత కార్మిక కుటుంబంలో జన్మించి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి గోల్కొండ కోట పైన బహుజన జెండా ఎగురవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపించిన యోధుడు సర్దార్ సర్వాయి




పాపన్న గౌడ్ అని కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, బసవరాజ్ గౌడ్,బాలగౌడ్,రాజా గౌడ్,నరసింహ గౌడ్,రమేష్ గౌడ్, వెంకటయ్య గౌడ్,కృష్ణయ్య గౌడ్,మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ ట్రాన్స్ ఫారంను తరలించండి



**నాచారం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ జాన్సన్ గ్రామర్ స్కూల్ ఈస్ట్ గెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు ట్రాన్స్ఫార్మర్లు ఉండడం వల్ల ఇబ్బందిగా మారిందని అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. రానున్న మహనీయుల జయంతి లను జరుపుకోవాలని ట్రాన్స్ఫార్మర్లు విగ్రహం పక్కకే ఉండడం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ట్రాన్స్ఫార్మర్ ను ఖాళీ స్థలంలో బిగించాలని కోరారు. నాచారం డివిజన్ ఎ ఈ నాగరాజ్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన విద్యుత్ అధికారి త్వరలోనే ట్రాన్స్ఫార్మర్లను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పనులను ప్రారంభిస్తామని ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి యాదగిరి, కొరపాక అంజి మాదిగ, శ్రీరామ్, ప్రమోద్, ఇళ్ల సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికుల బకాయిలు చెల్లించండి

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం



**మొవ్వ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** కృష్ణాజిల్లాలో 2024,-2025 ఆర్థిక సంవత్సరంలో మార్చి 31 వరకు పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు ఆరు నుండి 8 వారాల వరకు వేతనాలు ఇంతవరకు చెల్లించలేదు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 2025బి2026 ఆర్థిక సంవత్సరం సంబంధించిన నూతన పనులను ప్రారంభించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం 600 రూపాయలు వేతనం ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్న, నూతన సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో పనిచేసే ఉపాధి కార్మికులకు రోజు వేతనం 307 రూపాయలుగా నిర్ణయించడం కేంద్రం ప్రభుత్వానికి తగదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసినా, ఆ సంవత్సరంలో పనిచేసిన కార్మికులకు 6 నుండి 8 వారాల పని దినాలకు వేతనాలు ఇంతవరకు విడుదల చేయలేదు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి సుమారు 2,050 కోట్ల రూపాయలు ఉపాధి హామీ పథకం నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఇంతవరకు విడుదల చేయలేదు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ మూడు రోజుల్లో ఉపాధి హామీ పథకంలో ఉన్న పెండింగ్ నిధులను విడుదల చేస్తాం అని ప్రకటించిన ఆయన మాటలు, ప్రకటనకే పరిమితం అయినట్లుంది. వారాలు గడుస్తున్న, చేసిన పనికి వేతనాలు లేక ఉపాధి లేక గ్రామీణ ప్రాంత ప్రజలు అప్పుల భారంతో జీవనం కొనసాగిస్తున్నారు. కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో మెడికల్ కిట్లు, మంచినీరు, టెంట్ తో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఈ సమస్యలు పరిష్కారం కోసం జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### జిల్లా సిపిఎం నేతల డిమాండ్




**నారాయణపేట, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నారాయణపేట కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లై కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వవిద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్ ,బలరాం అంజిలయ్య గౌడ్, జోషి, అరుణ్ కుమార్,బొమ్మనపాడు బాల్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## తోకాడ గ్రామ రీ సర్వే సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

### రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం పయనం



**కోరుకొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో, రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా, బుధవారం రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, తోకాడ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సు నందు పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూముల విషయంలో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అందుకని కూటమి ప్రభుత్వ పరిష్కార కోసం రీసర్వే తలపెట్టిందని చెప్పారు. తమ భూముల విషయంలో రైతులు, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా రెవెన్యూ అధికారుల దృష్టి కి తీసుకుని రావాలని, అవి పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారమే గ్రామ రెవెన్యూ సదస్సు లక్ష్యమని, గత 5 ఏళ్ల వైసిపి పాలనలో లెక్క లేనన్ని భూ కబ్జాలు, అక్రమాలు చేసారని, కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండల అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా అభయ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ సరిహద్దులు ఉన్న శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో గల శ్రీఅభయ ఆంజనేయ స్వామి చతుర్థి వార్షికోత్సవ వేడుకలు బుధవారం కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారి మాల స్వీకరించి వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక గణపతి పూజ, అభిషేకము హోమము నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, కుటుంబ సభ్యులు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోండి

### సర్కిల్ ఉప కమిషనర్ రవి కుమార్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న యువత, రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తూ చేసుకోవాలని రాజేంద్ర నగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ అన్నారు. సర్కిల్‌లోని ప్రజావాణి కేంద్రాల్లో,లేదా వార్డు కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల్లో,ఈ దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు దరఖాస్తులను తీసుకోవడం జరిగితుందన్నారు. కావున ఈ సదావకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈనెల 11న అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



**అంబర్ పేట్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ శ్రీ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ రోజు శ్రీ అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శేఖర్ రెడ్డి గురుస్వామి తెలిపారు. బుధవారం ఆయన సతీష్ ముదిరాజ్ గురుస్వామి, రంగనాథన్ గురు స్వామి, మధు మోహన్ గురు స్వామి, శివ కుమార్, భరత్ నందన్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు బాగ్ అంబర్ పేట్ శ్రీ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం 12 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు పద్మా వెంకటరెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, అమృత, కన్నె ఉమా రమేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పద్మవతి డిపి రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ పూజాధి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తీరనున్న సీతా నగరం రోడ్డు కష్టాలు

- సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వరకు రోడ్డుకు గ్రీన్ సిగ్నల్
- త్వరలోనే పనులు ప్రారంభం: ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వరకు రోడ్డు వేయడానికి ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకువచ్చిన సందర్భంగా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణని సీతానగరం నుండి పురుషోత్తపట్నం గ్రామాల వరకు దారి పొడవునా ఉన్న గ్రామాలకు చెందిన నాయకులు, పెద్దలు, గ్రామస్తులు కలిసి సీతానగరం నుంచి పురుషోత్తపట్నం రోడ్డు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసిన నాయకులు గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల అమ్మకంపై వైరాలో సిపిఎం నిరసన



**వైరా, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాటీ చార్జీ చేయటాన్ని, విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఐ(ఎం) పార్టీ, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ జీవ వైవిద్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, లెకపోతే ప్రజల మనుగడ ప్రమాదంలో పడుతుందని, విభిన్న రకాల వృక్షాలు, పక్షులు, జంతువులు, జలచరాలు, క్షీరదాలకు నిలయమై హైదరాబాదుకు ఊపిరితిత్తులు లాగా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అమ్మడాన్ని ప్రకృతి ప్రేమికులు, మేదావులు, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వం అమ్ముతున్న 400 ఎకరాల భూమిలో 734 రకాలకు చెందిన నాలుగు లక్షల వృక్షాలు, 223 రకాల జాతులకు చెందిన పక్షులు, నక్షత్ర తాబేళ్లు, జింకలు, దుప్పులు, నెమళ్లు జీవ వైవిద్యంతో నివసిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న అడవులు ఉన్నాయని తెలిపారు. యునివర్సిటీ అబివృద్ధి కోసం ఉపయోగించాల్సిన భూములను ప్రభుత్వం తమ మనుగడ కోసం అమ్ముకోవడం తగదని హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు అనుసరిస్తూ ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెంచిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, రాచభంటి భత్తిరన్న, హరి వెంకటేశ్వరావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తమరావు, యనమద్ది రామకృష్ణ, తాళ్లూరి నాగేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మాడపాటి వెంకటి, కురుగుంట్ల శ్రీనివాసరావు, వెల్పుల మైఖేల్, నల్లమల కోటేశ్వరావు, పాసంగులపాటి చలపతిరావు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**నారాయణపేట, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్ని స్వాధీనం ఆపాలని, యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నిరసన తెలుపుతుంటే వారిని దౌర్జన్యంగా ఈడ్చి పడేసి ,వారిపై లాఠీచార్జ్ చేయడం ,అరెస్టులు చేయడం, వారిపై అక్రమ కేసులు పెట్టడం ప్రభుత్వ, పోలీసుల నిరంకుశత్వానికి నిర్దర్శనమని అన్నారు. ప్రభుత్వ భూమి అయితే అమ్మేస్తారా, అధికారం ప్రభుత్వ భూములను అమ్ముకోవడానికా, కాపాడటానికా అని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులపై, విద్యార్థి సంఘాల నాయకులపై నిర్బంధం దుర్మార్గమైన చర్య అని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు, నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ సత్యనారాయణ చౌరస్తాలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దశబ్దాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉండి, అనేక రకాల వృక్షాలకు, జంతువులకు ,పర్యావరణానికి నిలయంగా వున్న సెంట్రల్ యూనివర్సిటీ కంచ భూముల్ని 400 ఎకరాల్ని అమ్మడం కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దౌర్జన్య పూరిత విధానం సరైనది కాదని అన్నారు. పండుగ సెలవులలో విద్యార్థులంతా తమ సొంత గ్రామాలకు వెళ్లిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యపూరితంగా రాత్రులలో పెద్ద ఎత్తున చెట్లను ధ్వంసం చేయడం దుర్మార్గమైనది ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు రాజు, కృష్ణ, నాయకులు మంజుల, సుజాత కావేరి, గణేష్, మహేష్, విక్రమ్, పుష్పలత, అనుష, భానుప్రియ, శివ లీల, నిర్మల,శిరీష, మురళీకృష్ణ, కార్తీక్, నవీన్ తో తదితరులు పాల్గొన్నారు.

### రేపు ఉప్పల్-నారపల్లి..

## ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి చేయాలని నిరసన



సన్నాహక సమావేశంలో అఖిలపక్ష నేతల పిలుపు



**ఉప్పల్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నత్త నడకన నడుస్తున్న పనులకు వ్యతిరేకంగా ఈనెల 4వ తారీకు ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద జరుగు శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ గ్రామ పెద్దలు, వర్తక సంఘం, అఖిలపక్ష నాయకులు కలసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎలివేటెడ్ కారిడార్ పనుల విషయంలో నిరసన కార్యక్రమం చేయాలని ముందుకొచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపిన మేకల మధుసూదన్ రెడ్డి ,మేకల హనుమంత్ రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, గోనె అర్జున్ రెడ్డి ,బిక్కుమల్ల రమేష్, గిరి రామకృష్ణ. గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు వర్తక సంఘం వారు సలహాలు తెలియజేస్తూ ఎట్టి పరిస్థితుల్లో 4వ తారీకు జరుగు నిరసన కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో ఉప్పల్ ప్రజలను ఏకం చేసి విజయవంతం చేయాలని అందరూ ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ నరసింహారెడ్డి, మేకల శివారెడ్డి, బిజెపి నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీనివాస్ శర్మ, ఫణీంద్ర, నర్సిరెడ్డి, మేకల దయాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్, జల్లి మోహన్, పూడూరి జితేందర్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, బింగి భరత్ గౌడ్, పంగ రాజేశ్వర్ రెడ్డి, పోగుల సోమిరెడ్డి, సత్యరాజ్ గౌడ్, కాయ హనుమంత్, ముదిగొండ జగన్, నవీన్ గౌడ్, నరేంద్ర చౌదరి, జహంగీర్. గ్రామస్తులు జగదీశ్వర్ రెడ్డి, మేకల రామ్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, మహంకాళి నరసింహ ముదిరాజ్,కల్లూరి వేణు, గిరి చక్రధర్,సుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యోగిపై శ్రీ చైతన్య కాలేజీ వేధింపులు

### ఎస్సి, ఎస్టీ చైర్మన్ కు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ ఫిర్యాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** దళిత ఉద్యోగిపై అక్రమ కేసులు పెట్టిన శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణా ఎస్సి, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్యకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఎస్సి మాల కులానికి చెందిన రెబ్బ నాగరాజు గతంలో కూకట్పల్లిలోని శ్రీ చైతన్య కాలేజీ కేపీహెచ్బి వాగ్దేవి భవన్ లో ప్రిన్సిపాల్ గా పని చేసేవాడన్నారు. ఇందులో భాగంగా ఎజిఎమ్ జి.రవికుమార్, డీన్ డి.శంకర్ రావు కలిసి తనను స్టాఫ్ ముందు కులం పేరుతో తిట్టారని ఆ బ్రాంచ్ నుండీ తొలగించేందుకు ఒక స్త్రీ చేత తప్పుడు కేసులు పెట్టి వేధించారాని అందుకే అయన సదరు వ్యక్తులపైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు కూకట్పల్లి హౌసింగ్ బోర్డు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే ఇద్దరు వ్యక్తులపైన ఎఫ్ఐఆర్ నమోదు ఐయ్యింది కానీ అందులో నుండి ఎజిఎమ్ జి.రవికుమార్ పేరు ఛార్జ్ షీట్ లో లేదని అలాగే తన మీద కౌంటర్ కేసులు వి.లక్ష్మి చందన(వైస్ ప్రిన్సిపాల్) అనే మహిళా చేత అక్రమ కేసులు పెట్టి నేటికీ వేడిస్తున్నారని అన్నారు. దయచేసి తనను కాపాడాలి అని బాధితుడు చైర్మన్ ముందు వాపోయారు. ఈ విషయంలో ఎస్సి, ఎస్టీ అట్రసిటి కేసు, అలాగే ఛార్జ్ షీట్ లో ప్రధాన ముద్దాయిని తప్పించకుండా చర్యలు తీసుకొని బాధ్యునికి న్యాయం చేయాలనీ పబ్బతి శ్రీకృష్ణ చైర్మన్ తో చర్చించారు. పోలీస్ వ్యవస్థ మీద మాల మహానాడుకు నమ్మకం ఉంది, కానీ కొంతమంది పోలీస్ అధికారులు దోషులవైపు ఉండి బాధితునికి అన్యాయం చేయడం సిగ్గుచేటని అన్నారు. రెబ్బ నాగరాజు కుటుంబానికి ఎలాంటి హాని జరిగినా శ్రీ చైతన్య యాజమాన్యానిదే పూర్తి బాధ్యత అని పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. నాగరాజుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన సుహాసిని రెడ్డి

### రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తూప్రాన్, మార్చి 2 (నిఘా న్యూస్):** పేదల ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. దొడ్డు బియ్యం ఇవ్వడంతో కొందరు తినడం లేదని బ్లాక్ లో అతి తక్కువ ధరకు అమ్ము కుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం కార్యక్రమం శ్రీకారం చుట్టాడని అన్నారు. మార్కెట్లో సన్నబియ్యం కిలో 60 రూపాయలు ఉందని రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీతో కుటుంబానికి ఖర్చు తగ్గుతుందని అన్నారు. మొదట మనోహరాబాద్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలక్షన్ రెడ్డి, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి. రేకల కృష్ణా గౌడ్, మాజీ అధ్యక్షులు బక్క సత్య నారాయణ గౌడ్, శోభన్, రాజ్ గౌడ్, రమేష్ గౌడ్, పవన్, సంతోష్, దశరథ్, నాచారం అశోక్, పెంట గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాజు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టండి

### వైద్య ఆరోగ్యశాఖ ఏపీఎంసీఈ సభ్యుడు గొట్టిముక్కల



**కోరుకొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ప్రైవేట్ ఆసుపత్రులలో దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని వైద్యఆరోగ్యశాఖ జిల్లా అల్లోపతి ప్రైవేట్ మెడికల్ కేర్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం వారు ఇరువురు జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో రోగుల నుండి విపరీతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, రోగికి రకరకాల టెస్టులు, స్కానింగులు, ఎక్సరేలు పేరుతొ అధిక మొత్తంలో సొమ్ములు తీసుకుంటున్నారని తెలిపారు. ధర్నాలకోట మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ప్రతి పేదవానికి ఉచితంగా వైద్యం అందించాలన్న సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వైద్య సేవ ఉన్నపటికీ అనేక ఆసుపత్రులలో రకరకాల సాకులు చూపి ఆ స్కీంను పక్కన పెట్టి డాక్టర్లకు నచ్చిన రీతిలో వైద్యం అందిస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, చాలా చోట్ల సర్జరీ అవసరం లేకున్నా ఆపరేషన్ చేసి రోగుల జీవితాలతో ఆటలాడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ తక్షణం చర్యలు చేపట్టాలని డిఎంహెచ్ఓ కు ఆదేశాలు జారీ చేశారు.

## సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం

### గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని గండి చెరువు గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, రేషన్ దుకాణం ఏజెంట్ భాగ్యమ్మతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని మన ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి కొండల్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, లలిత, శేఖర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుర్రం రంగారెడ్డి, రాజు గౌడ్, బరిగెల రాము, లలిత గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క మాధవ రెడ్డి సిహెచ్ చారి, కారోబార్ కుమార్ గ్రామ పెద్దలు మహిళలు యువత పాల్గొన్నారు.

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నరసింహ యాదవ్

### తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం



**విజయవాడ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నరసింహ యాదవ్ ను పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు కలసి శాలువులతో ఘనంగా సత్కరించారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నరసింహ యాదవ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను తిరుపతికి చెందిన టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్ లు శాలువులతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు తిరుపతికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ సంఘాల ప్రతినిధులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఒక్కొక్కటిగా కూలుతున్న మున్సిపల్ క్వార్టర్స్

- క్వార్టర్స్ మెట్లు కూలి ఇంటిపై పడిన సిమెంటు గద్దలు
- మంచంపై ఉన్న ఓ చిన్నారికి తృటిలో తప్పిన ప్రమాదం
- సంఘటన స్థలాన్ని సందర్శించిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు



**కాచిగూడ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** నింబోలి అడ్డ సంజయ్ గాంధీనగర్ బస్తీ పక్కన కాచిగూడ మున్సిపల్ క్వార్టర్స్ ప్రమాదభరితంగా తయారయ్యాయి. ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం అక్కడి వారికి పట్టుకుంది. పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఈ క్వార్టర్ ను ఆనుకొని రేకుల ఇండ్లలో ఉంటున్న వారు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం శిథిలావస్థకు చేరిన ఓ క్వార్టర్స్ చెందిన రెండవ అంతస్తులు ఉన్న మెట్లు ఒక్కసారిగా కూలి సిమెంటు గద్దలు కింద ఉన్న రేకుల ఇంటిపై పడడంతో రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అయితే ఎక్కడైతే ఆ సిమెంటు గద్దలు పడ్డాయో దాని పక్కనే మంచంపై ఓ చిన్నారి పడుకొని ఉంది. అదృష్టవశాత్తు ఏమీ కాకపోవడంతో ఆ కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే కటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉండగా, ఈ సంఘటన వారిని మరింత భయభ్రాంతులకు గురిచేసింది. బుధవారం ఉదయం రేకుల ఇంటి ఇంట్లో నివసిస్తున్న చంద్రమణిభాయి, తన కూతురు వందనసింగ్ రెండు రోజుల క్రితమే ఇంటికి వచ్చింది. అలాగే ఏడాది గల మనుమరాలు నిత్యాసింగ్ ఉదయం ఇంట్లో మంచంపై పడుకోబెట్టారు. అదే సమయంలో ఆకస్మాత్తుగా పై నుంచి ధమాల్ అంటూ పెద్ద సిమెంటు గడ్డలు పెద్ద రేకులను పగులగొట్టుకుంటూ ఇంట్లో పడింది. అయితే అదృష్టవశాత్తు ఆ ఇంట్లో చిన్నారి పడుకుని ఉన్న మంచం పక్కనే పడింది. అదే చిన్నారిపై పడితే పెద్ద ప్రమాదం జరిగి ఉండేది. అది తలుచుకుంటూ ఆ మహిళలు భోరున విలపించారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అంబర్ పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీదేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య తమ సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. శిథిలావస్థకు చేరిన ఆ క్వార్టర్స్ ను పరిశీలించారు. పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో నోటీసులు ఇచ్చి వారిని అక్కడ నుంచి ఖాళీ చేయిస్తామని చెప్పారు. అలాగే గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దూసరి శ్రీనివాస్ గగౌడ్, బీజేపీ సీనియర్ నాయకుడు కన్నె రమేష్ యాదవ్‌లు సంఘటన స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించారు. అయితే క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, ప్రభుత్వం వీటిని కూల్చివేసి అక్కడ పక్కా ఇండ్లను కట్టించాలని, అందుకు స్థానికులు సహకరించాలని కోరారు.

# సత్యం కుటుంబానికి నగదు సాయం



**ముస్తాబాద్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన గురుకు సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సోషల్ మీడియాలో ఆర్థిక సహాయం అందించాలని మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు తన మిత్రులను గ్రామ యువతను కోరగా అందరి సహకారంతో 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మండల ఏళ్ళ బాల్ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారి పిల్లల చదువు పట్ల తగిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను, శీల ప్రశాంత్, ఆగుల్ల రాజేశం, పిట్ల విట్టల్, తలారి నర్సింలు, ఎద్దండి మహేందర్, మద్దికుంట సత్తన్న, జాల బిక్షపతి, కంచం నర్సింలు అనమేని రాములు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనుల్లో రైతులను వేధిస్తే సహించం

### సిపిఐ మండల కార్యదర్శి యంగల




**బోనకల్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** మండలంలో రోడ్డు విస్తరణ పనుల్లో రైతులను వేధిస్తే సహించబోమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. బుదవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ కలకోట నుండి మోటమర్రి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రైతులను సంప్రదించకుండా రైతుల భూముల్లోకి పరిధి మించి మట్టి తోలుతున్నారని, ఏంటని ప్రశ్నించిన రైతులను అడ్డగోలుగా, ఆమర్యాదగా లారీ డ్రైవర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ విషయమై అధికారులు కాంట్రాక్టులు దృష్టి సారించి అసలు పరిష్కరించాలని కోరారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్నేషనల్ స్కూల్ కు నిర్మించే రోడ్డు పనులు నాసిరకంగా చేస్తున్నారని, అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో ప్రభుత్వ ప్రతిష్ట పెరిగింది



**మధిర, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో పేదలకు సన్న బియ్యం పంపిణీతో ప్రభుత్వ ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. బుధవారం మండల పరిధి తొర్లపాడు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తో కలిసి సూరం శెట్టి కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ, గత పాలకులు సన్న బియ్యం పథకం అమలు ప్రకటనలకే పరిమితమైందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకము ఆదర్శమన్నారు. ప్రజల ఆరోగ్యానికి పోషక ఆహార పద్ధతులకు ఈ పథకం తోకదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, చేబ్రోలు కృష్ణ, కాశీబోయిన లక్ష్మణ్, వాసిరెడ్డి రవికుమార్, వాసిరెడ్డి వెంకటరావు, బొబ్బిల వీర వెంకయ్య, కాశీబోయిన శేషు కుమార్, వేల్పుల సాంబయ్య, వేల్పుల సత్యనారాయణ, షేక్ ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

# సంపులో పడి బాలుడి మృతి



**మద్దూర్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** నీటి సంపులో పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో బుధవారం జరిగింది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ధమ్ గాన్ పూర్ కు చెందిన ఎర్రి మహిపాల్ కొడుకు ఎర్రి మానస్ (4) ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇంటి ముందు ఆడుకుంటు వెళ్ళి ప్రమాద వశాత్తు ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో పడ్డాడు. గమనించిన నానమ్మ బాలుడి తల్లి బయటకు తీశారు. వెంటనే మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. నారాయణ పేట జిల్లా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం బాలుని డెడ్ బాడీని కుటుంభ సభ్యులకు అప్పగించినట్టు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు. బాలుడి మృతితో కుటుంభ సభ్యులు రోదనలు మిన్నంటాయి.

# క్రమశిక్షణకు నిలువెత్తు నిదర్శనం రాజేశ్వరరావు

### పదవి విరమణ సభలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు




**గోకవరం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** 15 సంవత్సరముల నుండి నేటికీ ఎంపీడీవో ఆఫీసులో సమయానికి వచ్చే ఏ కైక అధికారి నిబద్ధతతో ఎవరైనా ఉన్నారంటే ఈ ఓ పి ఆర్ డి ఎం రాజేశ్వరరావు అని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. బుధవారం రాజేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఒక మచ్చ కానీ సమయానికి ఆలస్యంగా ఎప్పుడూ ఆయన రావడం చూడలేదని, అంత నిబద్ధతతో పనిచేసిన అధికారి రాజేశ్వరరావు ఒక్కరే నని ఎంపీపీ తెలిపారు. ఎంపీడీవో గోవింద్ మాట్లాడుతూ ఆయన తో నాకు ఆరు నెలలే పరిచయము కానీ ఏనాడు కూడా ఈ పని చేయలేదు, సమయానికి రాలేదు అని నేను ఎప్పుడూ గమనించలేద ని సమయానికి వచ్చి బాధ్యతగా ప్రతి పంచాయతీని రోజుకు ఒకటీ లేదా రెండు పంచాయతీలను ఆయన అకస్మికం గా తనిఖీ చేయడం కార్యదర్శులకు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చి వారితో పని చేయించడం గొప్ప నేర్పరి అని ఆయన అన్నారు పలు పంచాయతీ కార్యాలయ కార్యదర్శులు ఆయన రిటైర్మెంట్ అవుతున్నారు. అంటే మాకే నమ్మకంగా లేదని ఆయనకి ఇంకా పది సంవత్సరాలు చేసే ఓపిక ఉందని ఆయన దగ్గర మేము చాలా నేర్చుకున్నామ ని మాకు పదవి విరమణ ఎంతో బాధ అనిపిస్తుందని ఇలాంటి అధికారి మళ్ళీ మాకు దొరకర ని వారు బాధను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరమణ చౌరస్తాలో..

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభం

### ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ



**అంబర్ పేట, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** అంబర్ పేట శ్రీరమణ చౌరస్తాలో భారీ కాంస్య విగ్రహ ఏర్పాటు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. గతంలో ఇక్కడ చిన్న విగ్రహం ఉండేది. ఫ్లైఓవర్ నిర్మాణంతో ఆ విగ్రహం చిన్నదై కనిపించకుండా పోతోంది. అదికాక రోడ్డుకు మధ్యలోకి వచ్చింది. అయితే దాని స్థానంలో మరో పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బాగ్ అంబర్ పేట్ అంబేద్కర్ నగర్ బస్తీవాసులు మాజీ రాజ్యసభసభ్యుడు వి.హనుమంతరావుకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండడంతో విహెచ్ సంబంధిత అధికారులతో మాట్లాడి విగ్రహం ఎక్కడ పెట్టాలనేది రెండు నెలల క్రితం నిర్ణయం తీసుకొని దానికనుగుణంగా పనులకు శ్రీకారం చుట్టారు. పంజాగుట్టలో ఏర్పాటు చేయడానికి తీసుకువచ్చిన అంబేద్కర్ విగ్రహాన్ని, బుధవారం అక్కడ నుంచి తీసుకువచ్చి శ్రీరమణ చౌరస్తాలో ఏర్పాటు చేసే పనులను మొదలుపెట్టారు. ఈనెల 14వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ విహెచ్ తో విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. విగ్రహ ఏర్పాటు పనులను టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటం అనిల్ కుమార్, కన్వీనర్ ఆర్.బాల్ రాజ్, కుంకుమ నరేందర్, కుంకుమ బలరామ్, కె.శివకుమార్, సభ్యులు కూరన్న కిషన్, పి.అశోక్ కుమార్, ఎస్.ప్రేంకుమార్, రావుల ప్రదీప్, సుంకం మన్మోహన్, కుంకుమ శ్రీకాంత్, సుంకం క్రాంతికుమార్, ఏడెల్లి రాకేష్, కుంకుమ మనీష్, ఎన్.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తనయుడి జన్మదిన వేడుకలు



**మంత్రాలయం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గాల్లో పట్టు ఉన్న ఏకైక నాయకుడు వై.ధరణి రెడ్డి అని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి అన్నారు. అంతేకాకుండా నాలుగు నియోజకవర్గాలలో ఎక్కడో ఒకచోట ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ధరణిధర్ రెడ్డి విజయం ఖాయమని వారన్నారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పట్టు ఉన్న నాయకుడిగా మంత్రాలయం శాసనసభ్యులు బాలనాగరెడ్డి తనయుడుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల ఆదరిస్తున్నారని వారున్నారు. చివరికి తాను ఇండిపెండెంట్ గా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పోటీ చేసిన, అంతేకాకుండా మంత్రాలయం నియోజకవర్గంలో పోటీసినా గెలుపు ఆయనదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే,కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో పట్టు ఉన్న ఏకైక నాయకుడు వై.ధరణిధర్ రెడ్డని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు అన్నారు. బుధవారం వైస్సార్సీపీ నేత వై.ధరణిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ టి భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా రాఘవేంద్ర సర్కిల్ లోని రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు, దుర్గా మాత, గణపతి విగ్రహాలకు పూజలు నిర్వహించారు. తదనంతరం జంగం జగదీష్ స్వామి సోదరుడు జంగం వీరేష్ స్వామి ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ భీమా మాట్లాడుతూ ఎవ్వరైనాఆపదలో ఉన్నామని కోరితే వారిని ఆదుకోవడంలో వై.ధరణిధర్ రెడ్డి అపన్నహస్తంగా నిలవడం గొప్ప విషయమన్నారు. అంతకుముందుమంత్రాలయం గ్రామంలో వెలసిన అన్ని దేవాలయాల్లో దేవత మూర్తులకు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ భీమయ్య ఆధ్వర్యంలో నారికేళాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డే నారాయణ, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ లు హెటల్ పరమేష్, వీరనాగప్ప వెంకటేష్ శెట్టి, మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులుమల్లికార్జున,జనార్దన్ రెడ్డి, వడ్డే నారాయణ, శివకుమార్, జక్కయ్య ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ లో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి




**రామంతపూర్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** రామంతపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఉత్సవాలను రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న 370 సంవత్సరాల క్రితమే మొగల్ చక్రవర్తులని ఓడించి గోల్కొండ కోటను వశపరచుకున్నారు. భువనగిరి కోట జనగామ జిల్లాలోని ఖిలా షాపూర్ కోట వర్షపరచుకొని ఒక నిరుపేద గౌడ జాతిలో పుట్టినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులకు ఆదర్శంగా నిలిచాడు. అలాంటి వ్యక్తి, వారసులైన గౌడ జాతి బిడ్డలు అతని స్ఫూర్తితో బీసీలకు బహుజనులకు రాజ్యాధికారం కోసం అతని ఆశయాలకు పాల్పడాలని గౌడ సంఘం ప్రతినిధి వేములకొండ వెంకన్న గౌడ్ పిలుపునిచ్చారు. ఈ రామంతాపూర్ గౌడ సంఘం సభ్యులు మల్లం మల్లేష్ గౌడ్, గోద శంకరయ్య గౌడ్,పూజారి సోమయ్య గౌడ్, పచ్చిమట్ల అనిల్ గౌడ్, బొందయ్య గౌడ్, యాదగిరి గౌడ్, సూదగోని మల్లేష్ గౌడ్, భరత్ గౌడ్, మహేష్ గౌడ్ కాలనీ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్, శంకరయ్య ముదిరాజ్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# లోక్సభ స్పీకర్ ను కలిసిన ఎంపీ శబరి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో లోక్ సభ స్పీకర్ కార్యాలయంలో బుధవారం స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. భూ కైలాసంగా పిలువబడుతూ , అస్టాదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్య క్షేత్రంకు కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవాలని ఆహ్వానించారు. అనంతరం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాకు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల చిత్రపటం, లడ్డు ప్రసాదం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు.

# మూగజీవాలకు నీటి తొట్టెలు



**బెల్లంకొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** వేసవి ఎండల దృష్ట్యా మూగ జీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్రామాల్లో ప్రత్యేకంగా నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మండలంలోని బెల్లంకొండ మూగజీవాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఉపాధి హామీ పథకం లో భాగంగా మండలంలోని బెల్లంకొండలో 5 తొట్లు వెంకటాయపాలెం1 ఎమ్మెల్యే గూడెం1 వన్నాయపాలెం 1 గంగిరెడ్డిపాలెం 1 పొడవు 8 మీటర్లు . వేలేడ్పు 2 మీటర్ గా నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీవో కోటమ్మ మాట్లాడుతూ ఒక్కొక్క చోటుకి 30 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు పిఎస్ కె.మస్తాన్ షరీఫ్ సర్పంచ్ జ్యోతి సముద్రం,మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ ఉప సర్పంచ్ షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**కాచిగూడ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆశగారి శ్రీనివాస్ అన్నారు. మైనర్లు, అంబులెన్స్ లు, వాటర్ ట్యాంకర్ల డ్రైవర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం స్టేషన్ పరిధిలోని బర్కత్ పురా, నింబోలి అడ్డా తదితర ప్రాంతాలలో ఏఎస్సై అనిల్ కుమార్ తో కలిసి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వాటర్ ట్యాంకర్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని, మంగళవారం ఓ వాటర్ ట్యాంకు డ్రైవర్ తాగిన మత్తులో డ్రైవింగ్ చేస్తుంటే చెక్ చేస్తే 205 నమోదు అయిందని చెప్పారు. అందుకే వాటర్ ట్యాంకు డ్రైవర్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే అంబులెన్స్ లను కూడా తనిఖీ చేస్తున్నామన్నారు. అవసరం లేకున్నా అంబులెన్స్ సైరన్ తో వాహనాలు వెళ్తున్నాయని, వాటిని దుర్వినియోగం చేస్తే ఎంవీ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని చెప్పారు. మైనర్లు కూడా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. వారిపై కూడా స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు వెల్లడించారు. మైనర్లకు ఎవరైతే వాహనాలు ఇస్తారో వారి బండిని వెంటనే సీజ్ చేస్తామని, కేసులు ఉంటాయని ట్రాఫిక్ సిఐ హెచ్చరించారు.

# సన్న బియ్యం పంపిణీలో అక్రమాలను సహించేది లేదు

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక కట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమానం భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని 11వ వార్డులో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల వెలుగు నింపేందుకు తీసుకు వస్తున్నామని అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథకాన్ని ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు అవ్వాలని సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే ఉన్నత అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజలందరూ కలిసి భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని,అక్రమ రవాణా జరిగేదని నేడు సన్నబియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో మధ్య తరగతి ప్రజలకు పండగ

### ఏఎంసి చైర్మన్ తలారి రాణి



**ముస్తాబాద్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ప్రతి పేద మధ్య తరగతి ప్రజలకు సన్న బియ్యం అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లోనే మొట్ట మొదటి సారి మన రాష్ట్రంలో మన ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి ప్రతి పేద మధ్యతరగతి వారికి నిజమైన పండుగను జీవితకాల ఆనందాన్ని నింపిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వం దొడ్డు బియ్యం అందించడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబాలు ఆ బియ్యాన్ని వండుకోవడం కోసం నానా తిప్పలు పడేవారని అన్నం ముద్దలు ముద్దలుగా అవ్వడం వల్ల తినడానికి కూడా పనికిరాకుండా ఉండేవని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేద మధ్యతరగతి కుటుంబాలు కూడా డబ్బున్న వారు తినే బిపిటి బియ్యం కడుపునిండా తినే విధంగా ఈ పథకం ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దిగారి శీనువాస్, తోట ధర్మేందర్ లు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉంటుందన్నారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించే విధంగా ప్రతి క్వింటాలకు ఐదు వందల రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని కావున రైతులు తప్పకుండా సన్న వడ్లు పండించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు,డిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎన్నారై జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, సీనియర్ నాయకులు మామిండ్ల ఆంజనేయులు, మెరుగు కిరణ్ కుమార్, బాలయ్య, లక్ష్మణ్, సంతోష్, పాక అంజయ్య రేషన్ డీలర్లు చంద్రకళ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంతో.. భూమాత ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

- ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పాటిద్దాం రైతన్నలకు ఆదాయం పెంచుదాం
- మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి



**బెల్లంకొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తూ అంతర పంటలు వేయటం ద్వారా రైతన్నలకు ఆదాయంతో పాటు భూమికి కావలసిన సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూమి ఆరోగ్యంగా ఉంటుందని మండల కోరు కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిపాలెం, పాపయ్యపాలెం, రైతు సేవా కేంద్రం నందు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 2025-26వ సంవత్సరంలో ప్రతి ఒక్క రైతు భూమి, విస్తీర్ణం, పంటలు, పాడి పశువులు వివరాలను సిబ్బందికి తెలియజేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకు వెళ్లేలా సిబ్బంది కృషి చేయాలని, అదేవిధంగా గ్రామంలో ఎన్.పి.ఎం.షాపులో ఘనజీవామృతం, కషాయాలు రైతులందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా ప్రజల భాగ స్వామ్యంతో, అనుబంధ శాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లేందుకు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, అదేవిధంగా ప్రతి ఒక్క రైతు వారికి భూమిలో మొత్తం విస్తీర్ణంలో( పీఎండిఎస్) భూమిలో సాగు చేయాలన్నారు. మిరప వరి ప్రతి, ప్రధాన పంటలకు ముందుగాను ఒక ఎకరాకు 500 కేజీల ఘనజీవామృతం చల్లి ప్రధాన పంటతో పాటు పలు అంతర్ పంటలు వేయటం ద్వారా రైతుకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రకృతి వ్యవసాయ నినాదాలు పాటిస్తూ, అజోలా ఉండగా- యూరియా దండగ, ప్రకృతి వ్యవసాయం చేద్దాం భూమి ఆరోగ్యాన్ని కాపాడుదాం, 365 రోజులు భూమిని పచ్చగా ఉంచుదాం, అంటూ గ్రామాల్లో పురవీధుల్లో తిరుగుతూ విద్యార్థిని, విద్యార్థులు, రైతులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏ సైదయ్య, ఎం పి ఎల్ పవన్ కుమార్, ఎంప్టీ అనంతలక్ష్మి, యూనిట్ ఇన్చార్జి టీ. మాధవి, తిరుపతమ్మ, ఐ సి ఆర్ పి.మహాలక్ష్మి, గ్రామ నాయకులు తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, బద్దూరి వీరారెడ్డి, బద్దూరి వెంకటకృష్ణారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతోత్సవాల బైక్ స్టిక్కర్ ఆవిష్కరణ



### డిసిపి ఆకాంక్ష్ యాదవ్

**భువనగిరి, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఈనెల 5తారీకు నుండి తేదీనుండి 14తారీకు వరకు జరిగే మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సామరస్యపూర్వహక వాతావరణంలో జరుపుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆకాంక్ష్ యాదవ్ అన్నారు. మహనీయుల జయంతోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డిసిపి ని కలిసి ఐదవ తేదీనుండి పద్నాలుగవ తేదీవరకు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డిసిపి ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను ప్రశాంతంగా నిర్వహించాలని నిర్వాహకులు మంచి కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. మహనీయుల జయంతోత్సవాలలో భాగంగా నిర్వహించే భీమ్ యాత్ర బైక్ స్టిక్కర్లను ఆవిష్కరించి బైక్ లకు అంటించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె జహంగీర్ మొహమ్మద్. ఇలియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో చారిత్రాత్మకంగా జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఇందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్,దొనకొండ రాములు, బండారు రవివర్ధన్, ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, వెంకట నర్సింగ్ నాయక్, ఎం.డి.ఇలియాస్, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, దర్గాయి హరిప్రసాద్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, పొలిశెట్టి అనిల్, డాకూరి ప్రకాష్, నాగరం శంకర్, బానోతు భాస్కర్ నాయక్, అందె నరేష్, అందే సాయి, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయాన్ని సందర్శించిన డిఆర్డిఏ పిడి



**గోకవరం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో బుధవారం స్వయం సహాయక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరానికి జరిగే వార్షిక రుణ ప్రణాళిక ట్రైనింగ్ నకు డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్వివిఎస్ మూర్తి పర్యవేక్షించారు. ప్రతి ఎస్ హెచ్ జి సభ్యురాలు రాబోయే కాలంలో వారికి ఏ రకమైన జీవనోపాధి ఏమి కావాలి అని నిర్ణయించుకుని ప్రణాళికలో చేర్చుకోవాలి. ఈ ప్రణాళికను ఎస్ హెచ్ జి సభ్యులలో వున్న కనీసం 10 వ తరగతిపై చదువుకున్న వారి ద్వారా చేయడం జరుగుతుంది. వీరు ఏవిధంగా చెయ్యాలి అని దిశా నిర్దేశాలు ఇవ్వడం జరిగింది.ప్రతి సభ్యురాలు కి ఏమి అవసరం అనేది ముందుగా గుర్తించి ప్రణాళిక చేసుకుంటే బాగుంటుందని సూచించారు. ఎలా చేస్తున్నారు అని కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. దీనికి వీరితో పాటు ఏపిఎం జయంతి రాజు ,సత్యన్నారాయణ, కనకదుర్గ,కిషోర్ సిసి లు, అకౌంటెంట్ అనుష ట్రైనింగ్ లో పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమల్లో ప్రమాదాల నివారణపై సమీక్ష







**తిరుపతి, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తిరుపతి కలెక్టరేట్లోని మీటింగ్ హాలు నందు ఫ్యాక్టరీలల్లో అకస్మికంగా జరిగేప్రమాదాల సంక్షోభ నివారణ చర్యలపై డెప్యుటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.రామకృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ సుధాకర్ రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ జె.రమణయ్య, శ్రీ కాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అమర రాజా సంస్థ డైరెక్టర్ నల్లగట్ల చంద్రబాబు పాల్గొని ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ చర్యలు గురించి ప్రసంగించారు.

## గరిసే ఋషికేష్ జయంతి సందర్భంగా అన్నదానం



**వలిగొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ మండల కన్వీనర్ గరిసే రవి కుమారుడు కీర్తిశేషులు ఋషికేష్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో బుధవారం కేక్ కట్ చేసి అరటి పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గరిసే రవి మాట్లాడుతూ తన కుమారుని జయంతి వర్ధంతి వేడుకల సందర్భంగా ప్రతి సంవత్సరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాపురం సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండాల సాయికుమార్, బొమ్మగోని మహేష్ కుమార్ గౌడ్ గరిసె రవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి



**దమ్మపేట, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం, దురదపాడు గ్రామంలో కాసాని మంగేశ్వరావు, నాగప్రసాద్ బ్రదర్స్ నివాసం ఎదురుగా గల తాటివనంలో తెలంగాణ చత్రపతి శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాగుపల్లి, దమ్మపేట గ్రామాలకు చెందిన గౌడ బంధువులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పటాన్ని కి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాసాని నాగప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి, ప్రతీక అని, తెలంగాణ బహుజన వీరుడని, రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి సంవత్సరం వారి వర్ధంతి, జయంతి రోజున ఆ మహనీయుని స్మరించుకొని, పాపన్న ను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని సామాజిక వర్గాలతో కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కాసాని మంగేశ్వరరావు, నాగప్రసాద్, వంగల రాంబాబు, జై గౌడ్ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జ్ నాయుడు రాధాకృష్ణ, నాగుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగాని నాగేశ్వరరావు, నాయుడు సతీష్, మిడత శ్రీను, అశ్వారావుపేట గౌడ సంఘం సభ్యులు కొనకళ్ళ శ్రీను, పర్సా రామేశ్వరరావు, మిద్దె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పునర నిర్మాణానికి భూమి పూజ



**వలిగొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బొడ్రాయి పునర్నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి ఎన్ రెడ్డి మాజీ ఎంపిపి చిట్టెడ్డి జనార్ధన్ రెడ్డి చిత్రెడ్డి దామోదర్ రెడ్డి తుమ్మల సంతోష్ మాజీ సర్పంచ్ జిను కల దానయ్య బండారు నరసింహారెడ్డిమాజీ సర్పంచ్ పోలేపాక చెమేయ్య పోలపాక యాదగిరి వేముల నరసింహ వేముల రమేష్ చిలకమర్రి బ్రహ్మాచారి ఆవుల స్వామి ఆవుల భిక్షపతి కొడతాల లక్ష్మయ్య పోలేపాక అనిల్ నిమ్మల గుట్ట నిమ్మల బిక్షం బండి రవికుమార్ కళ్లెం బాల శంకర్ ఏమిటి సంతోష్ చిలకమర్రి రామాచారి బైండ్ల అచ్చయ్య కుమారి రామచంద్ర కృష్ణ యాదవ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ప్రకృతిని నాశనం చేస్తున్న సీఎం రేవంత్

### ఓయూ ఉద్యమ నాయకులు మర్రి అనిల్ కుమార్



**మోత్కూరు, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** 400 ఎకరాల స్థలాన్ని జీవ వైవిధ్యాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న హెచ్.సి.యూ విద్యార్థులపై లాఠీ చార్జ్ ను తీవ్రంగా ఖండిస్తున్నానని ఓ.యూ ఉద్యమ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు. ఆయన బుధవారం పాత్రికేయులకు తెలుపుతూ 1975లో సిక్స్ ఫార్ములా పథకంలో భాగంగా నాటి ప్రధాని ఇందిరా గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని దాదాపు రెండు వేల ఎకరాలలో స్థాపించారు.నాటినుండి నేటి వరకు ఆ స్థలం కొంచెం కొంచెం తరుగుతూ వస్తుందని,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 400 ఎకరాలను ప్రైవేట్ వ్యక్తులకు అంటగడుతుండడం, హైదరాబాద్ కాంక్రీట్ జంగల్ లో అంతో ఇంతో మనుషులకు ప్రాణ వాయువు ఇచ్చే వృక్ష జాతిని అంతమొందిస్తున్నాడని అన్నారు.కోర్టుకు సెలవు రోజులలో ముప్పైకి పైగా జె.సి.బి లను పెట్టి అటవీ ప్రాంతాన్ని చదును చేసి జీవ వైవిధ్య నాశనానికి కారణం అవుతుండగా, అడ్డుగా వచ్చిన హెచ్.సి.యూ విద్యార్థులను అరెస్ట్ చేయడం తగదని అన్నారు.అంతకుముందు వికారాబాద్ ప్రాంతం లో దామగుండం అటవీ ప్రాంతాన్ని రెండు వేలఎకరాలను నేవి రాడార్ స్టేషన్ కు అప్పజెప్పి కోట్ల కొద్దీ వృక్షాల అంతానికి కారణం అయ్యాడు. ముఖ్యమంత్రి పదవికి ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఎక్కడ ఖాళీ భూములు కనిపిస్తే అక్కడ ప్రైవేట్ కు దారాధత్తం చేస్తుందని ఆరోపించారు.

## వలిగొండలో ఏఐవైఎఫ్ మండల మహాసభ



**వలిగొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** అఖిల భారత యువజన సమాఖ్య వలిగొండ మండల మహాసభలు శివశక్తి ఫంక్షన్ హాలులో జరిగాయి. ఈ మహాసభకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐవైఎఫ్ సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు.ప్రధానంగా గ్రామాలలో యువత బెట్టింగులకు వివిధ మాదక ద్రవ్యాలకి దూరంగా ఉండాలని యువత మంచి మార్గంలో నడవాలని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అన్నారు.అనంతరం నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా మారోజు నరసింహ చారి, మండల కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్, ఉపాధ్యక్షులుగా కూరేళ్ళ దేవేందర్, సహాయ కార్యదర్శిగా గుండేగాని నాగరాజు, కోశాధికారిగా మేడి దేవేందర్, 15 మంది తో కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశంలో సలిగంజి కృష్ణ కుమార్, బాలగోని రాజు, కందుకూరి వినయ్, సలిగంజి ప్రదీప్ మెట్టు లక్ష్మీనారాయణ, సంఘీ కృష్ణ, నార్కట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు నాణ్యమైన సెల్ ఫోన్లు అందించాలి

**పలమనేరు, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లకు నాణ్యమైన సెల్ ఫోన్లు అందించాలని ఫోరం ఫర్ అంగన్‌వాడి యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు చిలకమ్మ అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా నిర్వహిస్తున్న పోషణ్ ట్రాక్ యాప్, మరియు బాల సంజీవిని యాప్ లు, టి హెచ్ ఆర్, పసి పిల్లలు, గర్భిణీ ,బాలింతలు, మొదలగు నమోదు రిపోర్టులను గతంలో అందించిన నాణ్యతలేని సెల్ ఫోన్ ల ద్వారా ప్రభుత్వాలకు సర్వే చేసిన రిపోర్టులను పోతున్నామన్నారు. ప్రస్తుతం ఫోన్‌లు పనిచేయక పోవడంతో సేకరించిన రిపోర్టులు పంపలేదని పై అధికారులు ఒత్తిడితో పాటు, మెమోలు ద్వారా అంగన్వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. అంగన్ వాడి ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారు ఎక్కువ శాతం 10వ తరగతి చదివిన వారే ఉన్నారని గుర్తు చేశారు. ఇంత పని భారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోపినా ఓర్పు సహనంతో భరించి భయంతో నానా తంటాల పడి రిపోర్టులు పంపుతున్నా ప్రభుత్వాలు కనికరం లేకపోవడం బాధాకరమన్నారు. ఓ పక్క పని భారం మరోపక్క అధికారుల ఒత్తిడి ఉండడం వలన ఎంతోమంది అంగన్ వాడీలు మానసిక ఒత్తిడి గురై ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కష్టపడి పనిచేసే అంగన్ వా డి వర్కర్లకు 11,500, హెల్పర్లకు ఏడు వేలురూపాయలు గౌరవ వేతనం గా చెల్లించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. చాలి చాలని వేతనాలు ఇచ్చి అంగన్ వాడీల ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా పని చేయించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. నిత్యవసర ధరలు నప్పుడల్లా ప్రభుత్వ ఉద్యోగులకు అడగకనే వేతనాలు పెంచే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అంగన్ వాడి వర్కర్లకు, హెల్పర్లు మినీ లకు ఎందుకు పెంచలేక పోతున్నారో సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. నాగరత్న,రెడ్డమ్మ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యాప్ లన్నీ ఒకే యాప్ గా మార్చాలి, యాప్ మీద పూర్తిస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలి. నాణ్యమైన సెల్ ఫోన్‌లు అందజేయాలి, అంగన్ వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పుడే పేస్ యాప్ అమలు చేయాలి, అంగన్ వాడీలకు ధరలకు తగ్గట్టుగా వేతనాలు పెంచాలి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఫోరం ఫర్ అంగన్‌వాడి యూనియన్ మన ప్రాజెక్ట్, మన హక్కులు, మన సంక్షేమం అనే నినాదంతో అంగన్ వాడి సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం చేస్తుందని ఫోరం పర్ అంగన్ వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల రెడ్డమ్మ, భాగ్యమ్మ, రేణుక, పరిమళ, సరస్వతి,శ్రీదేవి, పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ పాపన్న వర్ధంతి వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి లష్కర్ గూడా గ్రామంలో గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ పారిజాత శేఖర్, గ్రామ పెద్దలు యాదయ్య గౌడ్ , సాయిలు గౌడ్,అల్లే బిక్షపతి యాదవ్,ధనయ్య , శ్రీనివాస్, నర్సింహా, యాదయ్య, దర్శన్,శ్రీశైలం, జంగమ్మయ్య,నర్సింహా, ఆంజనేయులు, జంగమయ్య, కిషన్, భాస్కర్ రెడ్డి, రవి, శ్రీకాంత్, శ్రీకాంత్,. హేమేధర్ రాజు యాదవ్ , నితిన్, భగత్ రాజ్, లింగం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నెలకొల్పండి

### సోషల్ వెల్ఫేర్ డిడి కి జయంతి ఉత్సవాల కమిటి వినతి



**వరంగల్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హనుమకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా ప్రభుత్వ స్థలంలో లేదా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన గల కంపోండ్ కు అనుకొని ఉన్న బాల వికాస వాటర్ ప్లాంట్ సెంటర్‌లో ఏప్రిల్ 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా భూమి పూజ చేయాలని మహానీయుల జయంతి ఉత్సవాల కమీటి ఆద్వర్యంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల జిల్లా కమిటీ నాయకులు పుట్ట రవి,అంకేశ్వరపు రాంచందర్ రావు, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి,బండారి సురేందర్, గద్దల సుకుమార్,సింగారపు రవి ప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లాలో చాల సంవత్సరాలుగా విగ్రహాన్ని నెలకొల్పాలని జిల్లా కలెక్టరుకు విన్నవించిన కనీసం స్పందించకుండా కాలయాపన చేశారని, ఖచ్చితంగా ఈ జయంతికి భూమి పూజ చేయాలని జిల్లా కలెక్టర్ ను, జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కిషన్,బొర్ర సంపూర్ణ, ఎర్ర చంద్రమౌళి, చిలువేరు సంపత్, కూనమళ్ళ అనిత,కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు:

### కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణలో తొలి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ అల్వాల్ లో ఐజి స్టాచ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల విప్లవ వీరుడని అన్నారు.మొగల్ పాలకులకు సింహ స్వప్నంగా నిలిచిన గొప్ప పోరాట వీరు డని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గంలోని ముఖ్య నిర్వాహకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కో కన్వీనర్ సిఎల్ యాదగిరి, కాలనీ ప్రెసిడెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, సాయిరాం గౌడ్, సురేందర్ రెడ్డి, ఉదయ్, సంతోష్ రెడ్డి ,శ్రీశైలం యాదవ్, మహిళ అధ్యక్షురాలు వీనస్ మేరీ,శశికళ, నిర్మల, సత్తయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, వేణుగోపాల్ గౌడ్, శరత్ గౌడ్, మల్లేష్ గౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లోగా... మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి






**ఖమ్మం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండలాల్లో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో,మున్సిపాలిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్ ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా.బి.పురంధర్,ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కష్టపడిన కార్యకర్తలనే..

## కుటుంబ సాధికార సారధులుగా ఎంపిక చేయండి

### ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి రూరల్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** గ్రామాలలో ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు కుటుంబ సాధికార సారుదులను ఎంపిక చేసే క్రమంలో కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్య ఇచ్చి ఎంపిక చేయాలన్న చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి నూతన కార్యాలయంలో యూనిట్, క్లస్టర్ ఇన్ చార్జీ లతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధుల ఎంపికలో ఒక మహిళ,ఒక పురుషుడు ఉండేటట్లు చూడాలన్నారు. కార్యకర్త, నాయకులే పార్టీకి వెన్నుముక లాంటి వారిని. వారి శ్రమ ఫలితమే చంద్రగిరిలో టిడిపి ఘన విజయం సాధించిందన్నారుగ్రామాలలో టిడిపి నాయకులందరూ ఐకమత్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ఖచ్చితంగా గుర్తింపు దక్కుతుందన్నారు. టిడిపి నాయకులు వైసిపి నాయకులతో లాలూచీ రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలుతప్పవన్నారు. మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటా మీ కష్టసుఖాలలో తోడై ఉంటానని అన్నారు. నాయకుల మధ్య వివాదాలు వర్గ విభేదాలు విడనాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నాయకులు కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను యూనిట్ ఇన్చార్జిలకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డులను ప్రతి కార్యకర్తకు ఇంటికి తీసుకెళ్లిఅందజేసి,ఆగుర్తింపుకార్డు ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం.తిరుమలరెడ్డి, ఏ ఈశ్వర్ రెడ్డి, వి సుబ్రహ్మణ్యం నాయుడు, బెల్లంకొండ మురళి, క్లస్టర్ ఇన్ చార్జీలు ఢిల్లీనాథరెడ్డి, డి.బిందు మాధవి, సింగు సుధా, హేమావతి, నాయకులు కే నరసింహారెడ్డి, బిరుదాల భాస్కర్ రెడ్డి, అవిలాల సుధాకర్, పరంధాం యాదవ్,కత్తి సుధాకర్,ఈ ఉమాపతి నాయుడు, జనార్దన్ చౌదరి, బాధూరు కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూముల ఆక్రమణపై సిపిఎం రాస్తా రోకో




**వలిగొండ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) భూములను రాష్ట్ర ప్రభుత్వ ఆక్రమణ విషయంలో విద్యార్థి సంఘ నాయకులను సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూముల విషయంలో అక్రమ వేలం వేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల విషయంలో కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రకటనలు చేయకుండా 400 ఎకరాల భూమిని కాపాడేందుకు పార్లమెంట్లో చర్చ జరపాలని రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం ఒత్తిడి తెచ్చే విధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.బిజెపి రాజకీయ లబ్ధి కోసం వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి చెందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల వేలం విషయంలో నియంతృత్వంతో వ్యవహరించకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సరిహద్దు ప్రాంతంగా ఉన్న రంగారెడ్డి జిల్లా చుట్టూ అన్యాక్రాంతమైన 18 వేల ఎకరాల భూములపై కమిషన్ వేసి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దాని ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని రాబట్టేందుకు ప్రయత్నించాలని,విద్యార్థులకు పరిశోధనలకు ఉపయోగపడే యూనివర్సిటీ భూములను వేలం వేసే, పర్యావరణాన్ని విధ్వంసం చేసే చర్యలకు స్వస్తి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్, దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,నాయకులు చేగురి నరసింహ, రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, మాదుగుల వెంకటేశం, మైసొళ్ల నరేందర్, వనం బాను చందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గొండ్రియాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**అనంతగిరి, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిథిగా అనంత గిరి మండలం గొండ్రియాల, కొత్తగూడెం గ్రామాల్లో ప్రారంబమైనది. ఈ సందర్భంగా వీరయ్య ముత్తినేని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో మన జాతి పిత మహాత్మా గాంధీ ముందుండి శాంతియుతంగా ఉద్యమించి ఉద్యమ శక్తులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని వారి ఆశయాలను కొనసాగిస్తూ, వారి కృషిని ప్రజల కి వివరించడం నేటి బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు మరో ప్రక్క ప్రతీ రోజు బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు చేస్తూ న్న సందర్భంలో రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ఈ యాత్ర చేస్తూ గత 13 నెలలుగా రాష్ట్ర ములో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ను ప్రత్యేకించి ఈ ప్రాంతం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి వారి జీవితాలను ఈ ప్రాంత ప్రజలకి అంకితం చేసి, వారు చేసిన అభివృద్ధి పలాలను, ఫలితాలను గ్రామ -గ్రామానికి తెలియజేసీ ప్రజలందరిని ఏకం చేయడమే ఈ యాత్ర ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి. గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్, మండల కార్యదర్శి నెల్లూరి వెంకటప్పయ్య, గొండ్రియాల ఉమా మహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్, మందపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుడు భూక్యా రవి, కొత్తగూడెం గ్రామ శాఖ భూక్య బాబురావు, కలకొండ నాగేశ్వరరావు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సైదులు, ఏపూరి జ్ఞానానందం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి రాని సచివాలయ సిబ్బంది

### వచ్చినా, చేతులు తడపందే కదలని ఫైళ్లు




**పలమనేరు, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం అమ్మ రాజుపల్లి పంచాయతీలో సమస్యలు ఫుల్ సిబ్బంది టైముకు నిల్ సచివాలయం డ్యూటీ వేళాలకు రాని సిబ్బంది పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రజలు పడిగాపులు కాస్తున్నాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలన్న పలమనేరుకి వెళ్లాల్సిందే అంటున్న డిజిటల్ అసిస్టెంట్, మురికినీటి కాలువలు శుభ్రత నిల్, వాటర్ ట్యాంకుల్లో పురుగులు నీళ్లు వస్తున్నా శుభ్రత కరువు. రైతులు పాస్ పుస్తకాలు ముటేషన్లు పెట్టాలన్న డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏ పార్టీలు గెలిచినా ఆ పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్న సిబ్బంది అని ప్రజల గుసగుసలు ఇంటి పన్ను వసూల్ లో అధిక మక్కువ చూపుతున్నారు. పేదలను కాల్చుకు తింటున్నారు. గ్రామంలో మంచినీటి వసతి కల్పించడంలో పూర్తిగా విఫల మయ్యారని ప్రజల ఆరోపిస్తున్నారు కనీసం ఉన్న బోరు ట్యాంకులు శుభ్రం చేస్తే బాగా బాగుంటుందని అంటున్నారు. ఈ విషయంలో అధికారులు చిన్న చూపు చూస్తున్నారు. పేదలంటే అంత చులకన భావన ఉందని ప్రజలు అధికారులను అంటున్నారు. మరి ప్రధానంగా ధ్రువీకరణ పత్రాలు మంజూరులో చేతులు తడపందే పనులు జరగడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సచివాలయంలో సిబ్బంది నాటకాలకు కట్టడి చేసి ప్రజలకు సేవలు అందించాలని కోరుతున్నారు. ఈ విషయమై అధికారులను చరవాణి ద్వారా వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

## టీడీపీతోనే యాదవుల ఉన్నతి

### యాదవ కార్పొరేషన్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి అచ్చన్నాయుడు

### హాజరైన మంత్రులు సవిత, పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డి







**విజయవాడ, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** టీడీపీతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు. యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం లభించిందన్నారు. వెనుబడినకులాలకుసీఎంచంద్రబాబుమరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నర్సింహాయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహాయాదవ్ అని చెప్పారు. మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, పార్థసారథి, సవిత తదితరులు ప్రసంగించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, టీడీపీకి బీసీలు ఎప్పుడూ బ్యాక్ బోన్ గానే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల నారాయణరావు, వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ కూటమి నాయకులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాలలో క్యాన్సర్ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు విజ్ఞప్తి

### కేంద్ర మంత్రి నడ్డాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి



**నంద్యాల, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రం నంద్యాలలో ప్రత్యేక క్యాన్సర్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాను ఎంపీ.డాక్టర్ బైరెడ్డి శబరి కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జె పి నడ్డాకు వినతి పత్రం ద్వారా ఆమె వివరిస్తూ నంద్యాల జిల్లా గడివేముల, కోలిమిగుండ్ల, పీపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలని, సున్నిపేంట, శ్రీశైలం ప్రాంతాల్లో డయాలిసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే నంద్యాల ప్రాంతంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న దృశ్య నంద్యాలలో ప్రత్యేక క్యాన్సర్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు పట్టణంలో ట్యూబర్క్యులోసిస్ వ్యాధి నిర్ధారణ, చికిత్స కోసం ప్రత్యేక కేంద్రాన్ని స్థాపించాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.



**అంబర్ పేట్ ఎంసిఎచ్ క్వార్టర్స్ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.**

*–అంబర్ పేట, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):*

## మదర్ థెరిసా సేవాసదనములో అన్నదానం



**మధిర, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** దివంగత కాంగ్రెస్ నేత కోట ఆంజనేయులు వర్ధంతి వేడుకలు బుధవారం దెందుకూరు గ్రామంలో ఘనంగా జరిగాయి. మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ నేత కోట ఆంజనేయులు వర్ధంతిని ఆయన తనయుడు దెందుకూరు గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ విజయశాంతి దంపతులు ఆంజనేయులు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మధిర పట్టణంలో ఉన్న మదర్ థెరిసా సేవాసదనం మానసిక దివ్యాంగుల పునరావస కేంద్రంలో ఉన్న వికలాంగుల పిల్లలకి అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, తన తండ్రి దివంగత నేత కోట ఆంజనేయులు ఎప్పుడు ప్రజా సేవ చేయాలనే తపనతో ఉండేవారన్నారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పదేళ్లపాటు సర్పంచిగా, సొసైటీ చైర్మన్ గా తను తన సతీమణి విజయశాంతి గ్రామానికి సేవలు అందించామని పేర్కొన్నారు. తన తండ్రి ఆశయాలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోట కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## జీపీఎస్ ట్యాగ్‌తో శునకాలకు వ్యాక్సినేషన్

### బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల

**మణికొండ, ఏప్రిల్ 2(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారిగా శునకాలకు జీపిఎస్ ట్యాగ్ తో రేబిస్ వ్యాక్సినేషన్ వేయించి చరిత్రలో నిలవడం జరిగిందని,బ్లూ క్రాస్, వ్యవస్థాపకురాలు ఛైర్పర్సన్ అక్కినేని అమల అన్నారు. గండిపేట్ మండలం మణికొండ మున్సిపల్ పరిధిలోని అల్కాపూర్ లో శునకాలకు,రేబిస్ వ్యాక్సినేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు.మణికొండ మున్సిపల్ పరిధిలో వాలాంటిర్స్ ద్వారా డేటా కలెక్షన్ చేపట్టి, జీపిఎస్,ట్యాగ్ చేసి 823 శునకాలకు వ్యాక్సినేషన్ వేయడం జరిగింది. ఇలా జీపిఎస్ ట్యాగ్ చేయడంతో,ఏఏ కాలనిలో ఎన్ని శునకాలకు, వ్యాక్సినేషన్ వేయడం జరిగిందో సులువుగా పసిగట్టేందుకు వీలుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి, డబ్ల్యూ 3 గ్లోబల్ వైస్ ప్రసిడెంట్ పంకజ్ శ్రీవాస్తవాజీ,కమిషనర్ ప్రదీప్ కుమార్, బ్లూ క్రాస్ మేనేజర్ కుమారి,బ్లూ క్రాస్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బండ రాయిని తొలగించి... పంటలకు నీటిని సాధించుకున్న రైతన్నలు



**తూప్రాన్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** దేశానికి రైతే రాజు అన్న నానుడిని రైతన్నలు అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అనేది మల్కాపూర్ గుండ్రెడ్డిపల్లి రైతుల సాహసాని చూస్తే నిజమే అనిపిస్తుంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గుండ్రెడ్డిపల్లి గ్రామ రైతులు చేసిన సాహసోపేత కార్యక్రమం. అపర భగీరథుడు ఆనాడు సాహసోపేతంగా ఆకాశ గంగను భూమికి తీసుకు వచ్చినట్టు రెండు గ్రామాల రైతులు ఒకరికొకరు చేదోడు వాదోడుగా నిలబడి అని వార్య కారణాల వలన కాలేశ్వరం ప్రాజెక్టు కాలువ ఆగిపోవడంతో వ్యవసాయానికి కావలసిన నీరు అందక అయోమయ పరిస్థితి. సమయోచిత ఆలోచనతో మల్కాపూర్ గుండ్రెడ్డిపల్లి రైతులు కలిసి కాల్వకు అడ్డుగా ఉన్న కొండను యంత్రాల ద్వారా తొలచి వారికి కావలసిన వ్యవసాయ నీటిని సొంతం చేసుకున్నారు. పంటలు సస్యశ్యామలంగా ఉంటే ప్రజలు సంతోషంగా ఉంటారనేది మల్కాపూర్ గుండ్రెడ్డీ పల్లి రైతన్నలు చేసిన ఈ కార్యక్రమమే నిదర్శనం.

### ఆక్రమాలను అరి కట్టేందుకే

# ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం

- 5జి ఫోన్ కొనుక్కోవాలని, మీ డబ్బులతోనే నెట్ వేసుకోవాలంటూ ఎస్ఎఫ్ఏలకు వేధింపులు
- జీతంతో పాటు ఫోన్ మెయింటెనెన్స్ కోసం అదనపు డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి

**అంబర్‌పేట, ఏప్రిల్ 2(నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఐటి విభాగం ఏడాది క్రితం ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టం(ఎఫ్ ఆర్ ఎస్) శానిటరీ సూపర్వైజర్ల పాలిట శాపంలా మారింది. గతంలో పారిశుద్ధ్య విభాగంలో వేలిముద్రల( బయోమెట్రిక్ విధానం) ద్వారా కార్మికుల హాజరు నమోదు చేసే పద్ధతి ఉండేది. ఈ విధానంలో కొందరు సూపర్వైజర్లు నకిలీ కార్మికులతో జీతాలు కొల్లగొడుతున్న ఘటనలు చోటు చేసుకోవడంతో జిహెచ్ఎంసి ఆ విధానాన్ని రద్దు చేసింది. గత ఏడాది మార్చిలో రికగ్నైజ్డ్ సిస్టం(ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని జిహెచ్ఎంసి ఐటి విభాగం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ విధానం ద్వారా సూపర్వైజర్లు తమ వద్ద ఉన్న ఫోన్ లో కార్మికుల ముఖాన్ని స్కాన్ చేసి హాజరు నమోదు చేయాల్సి ఉంది. ప్రస్తుతం గ్రేటర్ లోని 30 సర్కిళ్ల పరిధిలో ఉన్న 958 మంది సూపర్వైజర్లు ఎఫ్ ఆర్ ఎస్ విధానం ద్వారా తమ వద్ద పనిచేసే కార్మికుల హాజరు తీసుకుంటున్నారు. ఈ విధానం ప్రవేశ పెట్టిన ఆరంభంలో 4జి ఫోన్ ద్వారా నెట్ అవసరం లేకుండా, లైట్ అవసరం లేకుండా చీకట్లో కూడా హాజరు నమోదు చేయవచ్చని అధికారులు సూపర్వైజర్లకు చెప్పారు. అయితే ఆ తర్వాత మీరు 5జి ఫోన్ కొనుక్కోవాలని, నెట్ కూడా మీ డబ్బులతో తీసుకోవాలని అధికారులు చెప్పడం మొదలు పెట్టారు. మీరు ఏమైనా చేసుకోండి కార్మికుల అటెండెన్స్ తీసుకోవడం మీ బాధ్యత అంటూ ఇప్పుడు అంటున్నారని పలువురు ఎస్ఎఫ్ఏ లు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం తమకు ప్రతినెలా జిహెచ్ఎంసి రూ.16,888 చెల్లిస్తుందని, అందు లోనే వెయ్యి రూపాయల వరకు నెట్ కోసం ఖర్చవుతున్నాయని, మరో మూడు వేలు పెట్రోల్ ఖర్చులు పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అమలులో ఉన్న బయోమెట్రిక్ సిస్టంలో నెట్ తోపాటు మిషన్ మెయింటెనెన్స్ చార్జీల వరకు జిహెచ్ఎంసి భరించేదని వారు తెలిపారు. అయితే ప్రస్తుతం అమలు చేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ విధానం తమకు తలనొప్పిగా మారిందని వారు అంటున్నారు. చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్న తాము 5జి ఫోన్ కొనుక్కున్నామని, ప్రతి



నెల అదనంగా డబ్బులు పెట్టి నెట్ వేసు కుంటున్నామని వారు అంటున్నారు. తమ ఫోన్ పాడైతే తామే డబ్బులు పెట్టి మరమ్మతులు చేయించుకుంటున్నామని, అవసరమైతే కొత్త ఫోన్ కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఏలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ పాడైందని, నెట్టుకు డబ్బులు లేవంటే హాజరు నమోదు చేయడం మీ బాధ్యత అని, అంతా మీరే చూసుకోవాలంటూ అధికారులు ఉచిత సలహా ఇస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిహెచ్ఎంసి అధికారులు స్పందించి తమకు జీతంతో పాటు 5జి ఫోన్‌కు అవసరమైన నెట్ కు అదనంగా కొంత మొత్తం చెల్లించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టు కోవాలి

### ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన అంశం ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్స్ సౌకర్యం చేస్తామని దాదాపు రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంతవరకు ఉద్యమకారుల అంశంపై స్పందించకపోవడం సోచనీయమన్నారు. స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ పోస్టర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి, అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్ గంగపుత్ర, రాష్ట్ర మీడియా ప్రతినిధి దొమ్మాటి కిరణ్ కుమార్, టి యు ఎఫ్ ప్రతినిధి భాస్కర్,ఫోరం సభ్యులు నర్సింహ్మా చారి, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.



## కాళహస్తిలో ప్రజ్ఞానంద స్వామి పూజలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయానికి బుధవారం పెనుకొండ క్షేత్రం పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేసి ఆలయ అధికారులు ఏఈఓ లోకేష్ రెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నృత్యంజయ స్వామి వద్ద తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు జూలగంటి మురళి మహేష్ సరూపు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

### ఐపీఎల్ టికెట్ల అమ్మకాల్లో

# భారీ అక్రమాలు

- హెచ్‌సిఏ వైఖరిని నిరసిస్తూ ఉప్పల్ క్రికెట్ స్టేడియం ముట్టడి
- జగన్మోహన్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన యువజన కాంగ్రెస్

**ఉప్పల్, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ రావు వైఖరిని నిరసిస్తూ ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముట్టడించారు. స్టేడియం ముందు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు బయట నుంచి జగన్ మోహన్ రావుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జగన్మోహన్ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసే సమయంలో పోలీసులు యూత్ కాంగ్రెస్ నేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ హెచ్ సి ఏ అధ్యక్షులు జగన్ మోహన్ రావును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టికెట్స్‌ను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్స్ కు అక్రమంగా అమ్మకాలు చేస్తుందని




అన్నారు.క్రికెట్ అభిమానులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర నిరాశలకు గురి చేసిందని వెల్లడించారు. వెంటనే హెచ్సీఏ అధ్యక్షులు జగన్ మెహన్ రావును తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. నిరసన ధర్నా చేపట్టిన ఆకారపు అరుణ్ పటేల్ ను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. జగన్మోహన్ రావు పై విచారణ జరపాలని ఉప్పల్ పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు వాసు, ప్రశాంత్, అశోక్, కిషోర్,సచిన్, జయంత్, సాయి చరణ్, నవకాంత్, షాహిద్, జాఫర్, రేవంత్, భాను, బాపిరెడ్డి, సంపత్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖలో ప్రేమోన్మాది ఘాతుకంపై సీఎం దిగ్భ్రాంతి



**విశాఖపట్నం, ఏప్రిల్ 2 (నిఘా న్యూస్):** విశాఖపట్నంలో యువతిపై ప్రేమోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని అడ్డుకునే ప్రయత్నంలో నిందితుడి చేతిలో యువతి తల్లి నక్కా లక్ష్మీ ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. ఈ ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువతి ఆరోగ్య పరిస్థితిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# బిఆర్ఎస్ నేతల గుడ్ మార్నింగ్ మణికొండ

- సమస్యలపై నేతల ప్రజాభిప్రాయ సేకరణ
- పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2(నిఘా న్యూస్):** మణికొండ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కుంటుపడిందని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాల,పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని తులీప్ గార్డెన్స్,ఫ్రెండ్స్ కాలనీలోని ఫస్ట్ లైన్, జైహింద్ నగర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు.స్థానికంగా ఉన్న పార్క్‌లో పిల్లలు ఆడుకునే పరికరాలు,పెద్దలు జిమ్ చేసే పరికరాలు దెబ్బతిన్నాయని వాటి సంరక్షణ బాధ్యత ఉన్న మున్సిపల్ అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించడం లేదని వాపోయారు.

ప్రజా నాయకులు వారి సంబంధితుల అండదండలతో మున్సిపల్ చట్టాన్ని తుంగలో తొక్కి యదేచ్ఛగా ఇష్టం ఉన్నన్ని అంతస్తులు కడుతున్నా



అడిగే నాథుడే కరువయ్యాడని స్తానికులు ఆరోపిస్తున్నారు. లాలమ్మ గార్డెన్స్ నుండి,ఫ్రెండ్స్ కాలనీ వైపు నుండి తులిప్ గార్డెన్ గుండా వెళ్లే రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహన దారులు అతివేగముగా వెళుతున్న కారణంగా ప్రమాదాలు జరుగు తున్నాయని వాపోయారు.

పరిష్కారం కోసం మున్సిపాలిటీ వారు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని కోరారు. కొన్నిచోట బోర్లు ఎండిపోయిన కారణంగా కేవలం హైదరాబాద్ జలమండలి అధికారులపై ఆధార పడిన కారణంగా వారు సరిపడ నీళ్లు సరఫరా చేయడం లేదన్నారు. ఎక్కువ శాతం ట్యాంకర్ల మీద ఆధార పడడంతో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఆయా శాఖల అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షన ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. గుట్టమీది నరేందర్, బుద్ధోలు బాబు, మాల్యాద్రి నాయుడు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, కిరణ్ యాలాల, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి పాఠశాలపై కేసు నమోదు




**ముస్తాబాద్, ఏప్రిల్ 2(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి ప్రైవేట్ పాఠశాల యజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలిగించినందున పాఠశాల యాజమాన్యం ప్రోగ్రాం ఆర్గనైజర్ పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్సై గణేష్ ప్రకటనలో తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com